జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

శనివారం | 18-10-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 486 పేజీలు: 4 వెల : రూ.7

## బాణసంచా హోల్‌సేల్ పేరిట..
# దగా!







* దీపావళి దగ్గరపడుతుండడంతో ఐదురెట్లు అధికంగా విక్రయిస్తున్న వ్యాపారులు
* ఎవరైనా నిలదీస్తే పది నుంచి ఇరవై శాతం వరకూ డిస్కౌంట్
* ధరలు పర్యవేక్షించే వారు లేక ఇష్టారాజ్యంగా బాణసంచా విక్రయాలు
* విక్రయ షాపుల వద్ద నిబంధనలు బేఖాతర్

**శ్రీకాకుళం, అక్టోబరు 17 (వార్త):** జిల్లాలోని హోల్‌సేల్ బాణసంచా దుకాణదారులు కొనుగోలుదారులకు దగా చేస్తున్నారు. దీపావళి సమీపిస్తుండడంతో క్యాష్ చేసుకునే దిశగా ఆ షాపుల యజమానులు పావులు కదుపుతున్నారు. అందినంత కాడికి దోచేస్తున్నారు. బాణసంచా సామగ్రి ధరలు సైతం హోల్‌సేల్‌షాపుల్లో పేలుతున్నాయి. హోల్‌సేల్ అనేది పేరుకే గాని ఇక్కడ రిటైల్ షాపుల్లానే ధరలు ఉంటున్నాయి. దీపావళి సమీపిస్తుండటంతో బాణసంచా విక్రయాలు ఊపందుకున్నాయి. శ్రీకాకుళం జిల్లాకు సంబంధించి 12 వరకూ హోల్‌సేల్ షాపులు ఉన్నాయి. వీరు జిల్లాలో ఏడాది పొడవునా బాణసంచా విక్రయిస్తుంటారు. శ్రీకాకుళం పరసర ప్రాంతాల్లో నాలుగు చోట్ల, పలాస, ఆమదాలవలస, నరసన్నపేట, పాతపట్నం, హిరమండలం సమీపంలో కేంద్రాలు నిర్వహిస్తున్నారు. తమిళనాడు, విజయనగరం, ఒడిశా నుంచి సరకు తీసుకొస్తూ ఇక్కడ విక్రయాలు చేస్తున్నారు. ఏటా దీపావళి సీజన్లో రూ.కోట్లలో వ్యాపారం సాగుతుంది. ఉత్సవాలు, వివాహాలు, ఇతర కార్యక్రమాల సందర్భంగా పెద్దఎత్తున బాణసంచా వినియోగిస్తున్నారు. ఈ షాపుల నుంచే రిటైల్ షాపులకు బాణసంచా విక్రయిస్తున్నారు. అనుమతులు లేకున్నా కొందరు దుకాణదారులు ముందుగానే సరకు నిల్వ చేస్తున్నారు. జనావాసాల మధ్య అనధికారికంగా భద్రపరుస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో కొందరు నిబంధనలు అతిక్రమించి వ్యాపారం చేస్తున్నారు. అయితే దీపావళి ముందు రోజే విక్రయాలకు తాత్కాలిక అనుమతులు ఇస్తారు. అనుమతులు వచ్చిన వెంటనే స్టాక్ సిద్ధమైపోతుంది. నెల ముందుగానే తీసుకొచ్చిన నిల్వలు ఎక్కడ దాచి పెడుతున్నారన్నది ఆ పెరుమాళ్‌కే ఎరుక. మరికొందరైతే జనావాసాల మధ్య షాపుల్లో అనధికారికంగా మందుగుండు సామగ్రితోపాటు బాణసంచాను విక్రయిస్తున్నారు.

### బలగమెట్టులో పట్టుబడిన బాణసంచా..

శ్రీకాకుళం నగరంలోని బలగ మెట్టు జంక్షన్ వద్ద ఓ ఇంట్లో టాస్క్‌ఫోర్సు పోలీసులు దాడి చేసి పెద్ద ఎత్తున బాణసంచా సామ్రగిని పట్టుకున్నారు. నాగరాజు అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ప్రతి ఏడాది నాగరాజు పెద్ద ఎత్తున బాణసంచా సామగ్రికి తీసుకువచ్చి అనధికారికంగా విక్రయాలు చేస్తుంటాడు. టాస్క్‌ఫోర్సు పోలీసులకు ముందస్తు సమాచారం మేరకు శుక్రవారం అతని ఇంటిపై దాడి చేసి లక్షల రూపాయలు విలువ చేసే బాణసంచాను పట్టుకున్నారు. జనావాసాల మధ్య బాణసంచా విక్రయిస్తుండడం పట్ల సర్వత్రా ఆందోళన వ్యక్తమైంది. ఏదేనా ప్రమాదం జరిగివుంటే ఎవరు బాధ్యులవుతారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఈ దాడుల్లో రెండో పట్టణ సీఐ ఈశ్వరరావు, సిబ్బంది ఉన్నారు.


## టపాసులు విక్రయాలకు అనుమతులు తప్పనిసరి

* జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



దీపావళి టపాసులు విక్రయాలు జరిపేందుకు అనుమతులు తప్పనిసరిగా ఉండాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి, జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ లతో కలసి సంబంధిత అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షాపుల వద్ద ఎవరూ నిద్రించరాదని, బ్యారల్స్‌లో నీరు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అగ్నిమాపక సాధనాలని అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అవ్వకుండా షాపుల వద్ద పటిష్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. తాత్కాలిక అనుమతులు ఇచ్చే ముందు క్షేత్రస్థాయిలో పరిశీలించి అనుమతులు జారీ చేయాలని ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి చెప్పారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. టెలీ కాన్ఫరెన్స్‌లో శ్రీకాకుళం, టెక్కలి, పలాస ఆర్డీఓలు కె.సాయి ప్రత్యూష, కృష్ణమూర్తి, వెంకటేష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సూర్య ఘర్ యోజనపై అవగాహనకు..
# నేడు ప్రత్యేక కౌంటర్లు





* సోలార్‌పై సందేహాలు నివృత్తి, రిజిస్ట్రేషన్లకు అవకాశం * జిల్లాలో 2938 మంది లబ్ధిదారులు సోలార్ రూఫ్‌టాప్‌లు * ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ కృష్ణమూర్తి

**శ్రీకాకుళం,అక్టోబరు 17(వార్త):** గృహాలపై సోలార్ రూఫ్‌టాప్‌ల ఏర్పాటును ప్రోత్సహించేందుకు భారత ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహిస్తున్న 'ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన'పై జిల్లా ప్రజలకు పూర్తి వివరాలు అందించేందుకు శుక్రవారం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయనున్నట్లు ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్) సూపరింటెండింగ్ ఇంజినీర్ నాగిరెడ్డి క్రిష్టమర్తి కృష్ణమూర్తి శుక్రవారం తెలిపారు. జిల్లాలోని శ్రీకాకుళం, ఎచ్చెర్ల, ఆమదాలవలస, నరసన్నపేట, టెక్కలి, పాతపట్నం, పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గ కేంద్రాల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ కౌంటర్లు అందుబాటులో ఉంటాయన్నారు. తగ్గిన జీఎస్టీ.. ధరలతో ప్రభుత్వం ఇటీవల అమలు చేసిన జీఎస్టీ 2.0లో స్లాబ్‌ను తగ్గించడంతో సోలార్ రూఫ్‌టాప్ పరికరాల ధరలు గణనీయంగా తగ్గాయని తెలిపారు. రూ.లక్ష పరికరాలపై సుమారు రూ. 7 వేల వరకు తగ్గింపు లభించినట్లు తెలిపారు. పీఎం సూర్య ఘర్ యోజన కింద జిల్లాలో ఇప్పటివరకు 2938 మంది లబ్ధిదారులు సోలార్ రూఫ్‌టాప్‌లు ఏర్పాటు చేసుకుని తమ నెలవారీ విద్యుత్ బిల్లులను తగ్గించుకున్నారని ఎస్ఈ వివరించారు. ఈ ప్రత్యేక కౌంటర్లలో విద్యుత్ సిబ్బందితో పాటు సోలార్ పరికరాల విక్రయదారులు, బ్యాంక్ సిబ్బంది అందుబాటులో ఉంటారని, సోలార్ ఏర్పాటుపై ఏమైనా సందేహాలు ఉంటే వినియోగదారులు నేరుగా నివృత్తి చేసుకోవచ్చని సూచించారు. వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రూఫ్‌టాప్ సోలార్ ఏర్పాటు చేసుకోవాలని ఆయన కోరారు. పూర్తి వివరాల కోసం www.pmsuryaghar.gov.in లేదా ఏపీఈపీడీసీఎల్ వెబ్‌సైట్ ద్వారా పీఎం సూర్య ఘర్ వెబ్ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

## కొత్తూరు తహశీల్దార్ బాలకృష్ణను
# సస్పెండ్ చేయాలి

**కొత్తూరు అక్టోబరు17(వార్త):** కొత్తూరు తహశీల్దార్ బాలకృష్ణను సస్పెండ్ చేయాలని కర్లెమ్మ ఎంపీటీసీ వడ్డి గౌరీ కుమార్, టొంపల గోపి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టొంపల వెంకట రావు, జేఏసీ నాయకుడు వడమ శ్రీనివాస్‌రావు, మాజీ ఎంపీటీసీ ప్రతినిధి శమ్మాన ఉదయ్ కుమార్ తదితరులు డిమాండ్ చేశారు. శుక్రవారం కొత్తూరులో మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. ఇటీ వల జరిగిన మండల సమావేశంలో తహశీల్దార్.. వైస్ ఎంపీపీపై అవాకులు చెవాకులు మాట్లాడార న్నారు. తహశీల్దార్ అనేక అవినీతి ఆరోపణలు ఎదు ర్కొంటున్నారని, అతనిపై చర్యలు తీసుకోవాల న్నారు. అలాగే ప్రజాప్రతినిధులపై దురుసుగా ప్రవర్తిస్తున్నా రన్నారు. సమావేశంలో నాయకులు పుచ్చ అప్పా రావు, చింతాడ శ్రీను, ధూళి దాలయ్య, పసుపురెడ్డి అశోక్ కుమార్, దోర్నాన ఎండునాయుడు, బలగ సింహాచలం, బైరి సింహాచలం, తలసాని శ్రీను, లోపింటి అప్పలస్వామి, కలగాటి చిన్నారావు, ధూళి ఇల్లయ్య, తలచంద్ర రాంబాబు పాల్గొన్నారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## కృష్ణదాసుకు ఘన స్వాగతం

**సోంపేట/కంచిలి, అక్టోబరు 17(వార్త):** ఇచ్చాపురం నియోజకవర్గంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శుక్రవారం విచ్చేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కన్వీనర్ ధర్మాన కృష్ణ దాస్ కు కంచిలి మండల కేంద్రం సమీపంలో జాతీయ రహదారిపై వైసీపీ సీనియర్ నేత ఇప్పిలి కృష్ణారావు తదితరులు ఘన స్వాగతం పలికారు. ఆయనతోపాటు వైసీపీ నేతలు గుమ్మడి రామదాసు, డొక్కరి బలరాం, కుర్రాయి శివాజీ తదితరులు దుస్సాలువలు కప్పి పుష్పగుచ్చాలు అందించారు.



### అంబేద్కర్ గురుకుల హాస్టళ్ల పనులు

# వేగవంతం చేయండి

**కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**

**శ్రీకాకుళం, అక్టోబరు17 (వార్త):** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో అత్యవసరంగా చేయాల్సిన పనులను తక్షణమే వేగవంతం చేయాలని, నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ విద్య, సంక్షేమ, మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్పొరేషన్ ద్వారా జరుగుతున్న పనుల ప్రగతిపై శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆయన సమగ్ర సమీక్ష నిర్వహించారు. జిల్లాలో ఉన్న తొమ్మిది గురుకులాలకు అత్యవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, నిర్మాణాలపై ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సమీక్షలో దుప్పలవలస (మైదానం పాత నిర్మాణాలు, రోడ్లు), శ్రీకాకుళం పెదపాడు (దోమతెరలు, డ్రైనేజీ, లీకేజీలు), అమదాలవలస (కొల్లివలస డార్మెటరీ, ప్రహరీ గోడ, శానిటేషన్, విద్యుత్తు), తామరపల్లి (ఆధునీకరణ, నీటి సరఫరా) హాస్టళ్లలో ఉన్న సమస్యలు, వాటి పరిష్కారానికి అవసరమైన నిధులపై కలెక్టర్ చర్చించారు. ముఖ్యంగా కొల్లివలసలో మోడ్రన్ కిచెన్ కోసం రూ.15 లక్షలు, పలాస మమ్మతులకి రూ.10 లక్షలు అవసరమని అధికారులు తెలిపారు. నందిగాం హాస్టల్‌లో రూ.1.79 కోట్లతో జరుగుతున్న డైనింగ్ కం కిచెన్ హాల్, తరగతి గదుల నిర్మాణాన్ని ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని గడువు విధించారు. మరుగుదొడ్ల నిర్మాణం కోసం స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ నుంచి నిధులు వచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొన్ని హాస్టల్స్‌లో పారిశుధ్యం, మంచినీటి సౌకర్యం సరిగా లేదని ఫిర్యాదులు రావడంతో, ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించి, విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ విషయంలో ఎలాంటి జాప్యం, నాణ్యతలో రాజీ అంగీకరించేది లేదని స్పష్టం చేశారు. సమావేశంలో ఈఈ బి. రామకృష్ణ, డీఈఈ బి.శ్రీరాములు, జిల్లా కో ఆర్డినేటర్ వై. యశోద లక్ష్మీ, వివిధ హాస్టళ్ల ప్రిన్సిపాల్స్‌కు పనుల పురోగతి నివేదికలు సమర్పించాలని సూచించారు.



### అర్జీదారుల సమస్యలు పరిష్కరిస్తాం

పెన్షన్లు కోసం ముందుగా అర్జీలు పెట్టుకున్న అర్జీదారుల్లో కొంత మందికి పెన్షన్లు మంజూరైనట్లు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వెల్లడించారు. శుక్రవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన స్వాభిమాన్ దివ్యాంగుల ప్రత్యేక గ్రీవెన్స్‌లో కలెక్టర్‌తో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్‌లు అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ మూడవ శుక్రవారం స్వాభిమాన్ దివ్యాంగులకు ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇంత వరకు నిర్వహించే 11 శుక్రవారాల గ్రీవెన్స్‌లో 169 అర్జీలు స్వీకరించినట్లు వివరించారు. ఇంత వరకు వచ్చిన అర్జీలలో పెన్షన్లు, మెడికల్, చిన్న చిన్న భూ సమస్యలు, బ్యాటరీ ట్రై సైకిల్స్, ట్రై సైకిల్స్, వినికి యంత్రాలు, తదితర వాటిపై వచ్చినట్లు పేర్కొన్నారు. కొంత మంది ఉపాధి అవకాశాలు కోసం అర్జీలు పెట్టుకోగా వారికి నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా శిక్షణ ఇచ్చి విశాఖపట్నంలో ఉపాధి అవకాశాలు కల్పించినట్లు చెప్పారు. ప్రతీ నెల జాబ్ మేళాలు ఏర్పాటు చేస్తున్నామని జాబ్ మేళాల్లోనూ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. మెడికల్ సమస్యలకు సంబంధించి జిజిహెచ్, డిసిహెచ్ వారితో అక్కడికక్కడే పరిష్కారానికి ఆదేశాలు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు గత నెల మూడవ శుక్రవారం స్వాభిమాన్ కు హాజరై కొన్ని బ్యాటరీ ట్రై సైకిల్స్, ట్రై సైకిల్స్, వినికిడి యంత్రాలు పంపిణీ చేసినట్లు చెప్పారు. ట్రై సైకిల్స్, బ్యాటరీ ట్రై సైకిల్స్ మరమ్మతులకు గురైతే వాటి మరమ్మతులకు జిల్లా పరిషత్ లో ఒక రూం కేటాయించి అక్కడే మరమ్మతులు చేపడతారని చెప్పారు. ప్రతీ నెల మూడవ శుక్రవారం నిర్వహిస్తున్న స్వాభిమాన్ రోజునే ఉద్యోగుల గ్రీవెన్స్ ఉంటుందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ స్పష్టం చేశారు. శుక్రవారం నిర్వహించే స్వాభిమాన్‌లో 11 అర్జీలు స్వీకరించారు. స్వీకరించిన 11 అర్జీలలో పెన్షన్లు, బ్యాటరీ సైకిల్స్, తదితర వాటి గూర్చి అర్జీలు వచ్చినట్లు తెలిపారు. అర్జీలు స్వీకరణలో జిల్లా పరిషత్ సిఈఓ సత్య నారాయణ పాల్గొన్నారు. స్వాభిమాన్‌లో వైద్య ఆరోగ్య శాఖ, రిమ్స్, ఎస్సీ కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు.



## శైవ క్షేత్రాలకు ప్రత్యేక సర్వీసులు

**శ్రీకాకుళం, అక్టోబరు17 (వార్త):** కార్తీకమాసంలో శైవ క్షేత్రాలకు వెళ్లేందుకు ప్రత్యేక బస్సులను నడుపుతున్నామని శ్రీకాకుళం జిల్లా ప్రజా రవాణా అధికారి అప్పలనారాయణ తెలిపారు. ప్రత్యేక బస్సులకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తీకమాసం పురస్కరించు కుని ఈనెల 26, వచ్చేనెల 2,9,16 తేదీల్లో బస్సులు నడుపుతామన్నారు. సూపర్ లగ్జరీ బస్సుకి రూ.2,400, అల్ట్రా డీలక్స్ రూ.2350గా టిక్కెట్ ధర నిర్ణయిం చామన్నారు. ఈ అవకాశాన్ని భక్తులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్ర మంలో శ్రీకాకుళం 1వ డిపో మేనేజర్ అమరసింహుడు, శ్రీకాకుళం 2 డిపో మేనేజర్ శర్మ, అసిస్టెంట్ మేనేజర్లు, స్టేషన్ మేనేజర్, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్తూరులో జర్నలిస్టుల నిరసన

**కొత్తూరు,అక్టోబరు 17 (వార్త):** అక్రమ మద్యంపై కథనాలు రాసిన పత్రికలపై కూటమి ప్రభుత్వం కేసులు పెట్టడాన్ని నిరసిస్తూ మండలంలోని జర్నలిస్టులు కొత్తూరు నాలుగు రోడ్ల కూడలిలో నిరసన కార్యక్రమం చేపట్టారు. పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని, స్వతంత్రంగా పనిచేస్తున్న మీడియాపై ఇలాంటి దాడులు ప్రజాస్వామ్యానికే ప్రమాదకరమని జర్నలిస్టులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండించారు. నిరసన అనంతరం కొత్తూరు తహసీల్దార్ కె. బాలకృష్ణకి జర్నలిస్టులు వినతిపత్రం అందజేశారు.

## మీడియా హక్కులను హరించొద్దు

**నరసన్నపేట/జలుమూరు, అక్టోబరు17(వార్త):** మీడియా హక్కులను హరించడం ప్రజాస్వామ్యంలో మంచిది కాదని నరసన్నపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చంద్రమోహన్ దేవ్ అన్నారు. మీడియా కథనాలపై వాస్తవాలను సేకరించి, వాటిపై చర్యలు చేపట్టాలన్నారు. పత్రికా విలేకరులను, అరెస్టులు చేయడం సరి కాదన్నారు. ప్రభుత్వం మీడియా ప్రతినిధుల హక్కులను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం తహశీల్దార్ కు నరసన్నపేట మీడియా ఏపీడబ్ల్యూజే ప్రతినిధులతో కలిసి వినతి పత్రం అందించారు.

## పీహెచ్‌సీ వైద్యులకు బాసటగా సిబ్బంది నిరసన

**సోంపేట, అక్టోబరు 17(వార్త):** రాష్ట్రవ్యాప్తంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చెందిన ప్రభుత్వ వైద్యులు తమ డిమాండ్ల సాధన కోసం 13 రోజులుగా సమ్మె చేస్తున్న విషయం తెలిసిందే. వైద్యుల సమ్మెకు బాసటగా శుక్రవారం ఎంఎస్‌పల్లి పిహెచ్‌సి వైద్య సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి ఆసుపత్రి ప్రాంగణంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వ వైద్యుల పట్ల సిబ్బంది పట్ల ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ స్థాయిలో వైద్యులు సమ్మెతో సేవలు కుంటుపడి ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయాన్ని ప్రభుత్వం ఇప్పటికీ గుర్తించకపోవడం దారుణమని పేర్కొన్నారు.

## వెంకటరమణకు 'భారత విశ్వ విభూషణ్' అవార్డు

**జలుమూరు, అక్టోబరు17(వార్త):** లింగాలవలస గ్రామానికి చెందిన ప్రముఖ బుర్రకథ హాస్యనటుడు, గాయకుడు, నాటక రచయిత, దర్శకుడు గంగరాపు వెంకటరమణకు 'భారత విశ్వ విభూషణ్ జాతీయ పురస్కారం' లభించింది. కళా రంగంలో ఇరవై సంవత్సరాలుగా నిరంతర సేవలు అందిస్తున్న వెంకటరమణ ప్రతిభను గుర్తించి తెలుగు వెలుగు సాహిత్య వేదిక సంస్థ ఈ అవార్డుతో సత్కరించింది. అవార్డు ప్రదాన కార్యక్రమం హైదరాబాద్ త్యాగరాజ గాన సభ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ పురస్కారాన్ని దైవజ్ఞ శర్మ వెంకటరమణకు అందజేశారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ, వృత్తి పట్ల మరింత బాధ్యత పెరిగిందన్నారు. రాష్ట్రంలో అనేక గొప్ప బుర్రకథ కళాకారులు ఉన్నారన్నారు. వారిని ప్రభుత్వం గుర్తించి ప్రోత్సహిస్తే, ఉత్తరాంధ్ర కళాకారులు జాతీయ స్థాయిలో మరింత రాణించగలరన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

**నరసన్నపేట/జలుమూరు, అక్టోబరు17(వార్త):** నరసన్నపేట పట్టణంలోని జ్ఞానజ్యోతి డిగ్రీ కళాశాలలో గురువారం ఫ్రెషర్స్ డే, ఫేర్వెల్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. మొదటి సంవత్సరం విద్యార్థులకు ఫ్రెషర్స్ డే నిర్వహణతో పాటు మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఫేర్వెల్ డే సంయుక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రిన్సిపాల్ కృష్ణారావు మాట్లాడుతూ క్రమశిక్షణ విద్యార్థుల విజయానికి తొలి మెట్టు అని తెలిపారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఎంతో శ్రమ పడితే గాని ఉన్నత శిఖరాలు అధిరోహించలేరని స్పష్టం చేశారు. జ్యోతి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వరుదు ప్రవీణ మాట్లాడుతూ డిగ్రీలో చదువుకున్న మూడేళ్ల విద్య.. వందేళ్ళ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసే దిశగా విద్యార్థులు తమ లక్ష్యాలను నెరవేర్చుకోవాలని తెలిపారు. అనంతరం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేసి, సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థుల ఆట పాటలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఏఓలు హనుమంత అప్పారావు, వెలమల సత్యనారాయణ. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అసిరినాయుడు తదితర అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

# డిజిటల్ బుక్‌లో నేరుగా కార్యకర్తలే ఫిర్యాదు చేయాలి

**నరసన్నపేట/జలుమూరు, అక్టోబరు17(వార్త):** నరసన్నపేట మండలం దూకులపాడు గ్రామంలో దూకులపాడు - గొట్టిపల్లి క్లస్టర్ పరిధి రచ్చబండ (కార్యకర్తలతో కృష్ణచైతన్య) కార్యక్రమంలో పాల్గొన్న యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి పాలనలో సంక్షేమం కంటే కక్షలకే అధిక ప్రాధాన్యమిస్తున్నారని, వైసీపీ కార్యకర్తలను ఇబ్బందుల గురి చేయడమే కూటమి లక్ష్యంగా పాలను కొనసాగుతుందన్నారు. అందుకోసమే వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి డిజిటల్ బుక్ ఆవిష్కరించారని, కార్యకర్తలకు జరిగిన అన్యాయాలను, కష్టాలను కార్యకర్తలే నేరుగా డిజిటల్ బుక్ లో నమోదు చేయవచ్చునని సూచించారు. కార్యకర్తలకు అండగా ఎల్లప్పుడూ ఉంటామని భరోసా ఇచ్చారు. వైసీపీ కార్యకర్తలకు రాబోయే జగనన్న పాలనలో ప్రాధాన్యత ఉంటుందన్నారు. యువతకు కూటమి ప్రభుత్వం మోసం చేసిందని రాబోయే ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి అన్ని వర్గాలు వారు తగిన బుద్ధి చెపుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ శ్యాం ప్రసాద్ రెడ్డి, ఎంపీపీ అరంగి మురళీధర్ , జెడ్పీటీసీ చింతు రామారావు, మండల అధ్యక్షులు లుకలాపు రవి,రాష్ట్ర పొందర కూరకుల విభాగం అధ్యక్షులు రాజపు అప్పన్న, నియోజకవర్గ పంచాయతీ రాజ్ అధ్యక్షులు బగ్గు రమణయ్య,



నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షులు సురంగి నర్సింగరావు, రాష్ట్ర రైతు కార్యదర్శి కనపల శేఖర్ రావు , ఆల్ ఇండియా తూర్పు కాపు అధ్యక్షులు పతివాడ గిరీశ్వరం, మండల బూత్ కమిటీ అధ్యక్షులు బబ్బోది ఈశ్వరరావు,మండల యూత్ అధ్యక్షులు బుద్దల రాజశేఖర్,మండల విద్యార్థి విభాగం అధ్యక్షులు పాగోటి భరత్, మండల పార్టీ ఉప అధ్యక్షులు నేతింటి రాజేశ్వరరావు, సర్పంచ్లు అల్లు ఆశిరినాయుడు, అవ్వ రవి , రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శి కనపల అరవింద్ మండల యూత్ ఉప అధ్యక్షులు తోట భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## వీరఘట్టానికి సరికొత్త హంగులు

### సెంట్రల్ లైటింగ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే, సుడా చైర్మన్

**వీరఘట్టం, అక్టోబరు17(వార్త):** మండల కేంద్రం వీరఘట్టంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుతో సరికొత్త హంగులు ఏర్పడ్డాయి. సుడా 46 లక్షల రూపాయలతో ఏర్పాటుచేసిన సెంట్రల్ లైటింగును శుక్రవారం ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ, సుడా చైర్మన్ కొరికాన రవికుమార్‌లు కలిసి ప్రారంభించారు. పాలకొండ రోడ్ లోని పెట్రోల్ బంకు నుండి ఒట్టిగెడ్డ వంతెన వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వీరఘట్టాన్ని అభివృద్ధి చేస్తామ న్నారు. అతి తక్కువ కాలంలోనే అభివృద్ధి అంటే ఏమిటో తాను చేసి చూపించానన్నారు. ప్రజల సహకారంతో వీరఘట్టం పట్టణ రూపురేఖల్ని





మారుస్తానని, పట్టణ అభివృద్ధికి ప్రజలు తమ సలహాలు కూడా అందించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ పొదిలాపు కృష్ణమూర్తి నాయుడు, వీరఘట్టం మండల టిడిపి అధ్యక్షులు ఉదయాన ఉదయభాస్కర్, పట్టణ శాఖ అధ్యక్షులు జామి లక్ష్మీనారాయణ, బల్లా హరిబాబు, తూముల రమేష్, జంపు శేఖర్, కూటమి నాయకులు చింత ఉమామహేశ్వరరావు, గొర్లే గౌరు నాయుడు, పొన్నాడ నాగేశ్వరరావు, మత్స వెంకటరమణ, వెలగాడ శ్రీనివాసరావు, సుడా అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులు విజయపథంలో సాగాలి



**సోంపేట, అక్టోబరు 17(వార్త):** విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని విద్యార్థులు విజయపథంలో సాగాలని ప్రముఖ మనోవికాసనిపుణుడు రామ్ బుడ్డి గణపతి పేర్కొన్నారు. ఈ మండలం కొర్లాం పంచాయతీ గుణకపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులను ఉద్దేశించి జీవిత పాఠం... జీవన నైపుణ్యాలు అనే అంశంపై ఆయన శుక్రవారం మాట్లాడారు. విద్యార్థుల జీవితంలో జయాపజయాలు చీకటి వెలుగుల వంటివిద్యార్థుల జీవితంలో జయాపజయాలు చీకటి వెలుగుల వంటివని అన్నారు. ధైర్యంతో ముందుకు సాగితే మంచి విజయాలు సాధ్యమని పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయులు టి.కృష్ణారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# మీడియాపై రాజకీయ కక్ష సరికాదు

**-లిబరేషన్ రాష్ట్ర నాయకులు తామాడ సన్యాసిరావు**



**పలాస, అక్టోబరు 17(వార్త):** సమాజానికి మూల స్తంభమైన మీడియాపై రాజకీయ కక్షలు సరికాదని, ప్రభుత్వ వైఫల్యాలు ప్రశ్నించినందుకు ఏపీ ప్రభుత్వ దాడులు హేయమైన చర్య అని సిపిఐ యం యల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి తామర సన్యాసిరావు అన్నారు. పలాస మండలం బొడ్డపాడులో విలేకరు సమావేశంలో మాట్లాడారు. ఏపీలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించినందుకు మీడియాపై దాడులను నిరసిస్తూ జర్నలిస్టులు, ప్రజాసంఘాల నాయకులు శుక్రవారం నిరసన చంద్రబాబు ప్రభుత్వం తీరును ఎండగట్టారు. ఈ సందర్భంగా సిపిఐ యంయల్ లిబరేషన్ శ్రీకాకుళం జిల్లా కార్యధర్శి తామాడ సన్యాసిరావు మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించినందుకు సాక్షి పత్రికపై చంద్రబాబు ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు దిగడం సరైనది కాదన్నారు.

నిజాలు నిర్భయంగా రాసే, చూపించే మీడియా సంస్థలపై టెర్ర రైజ్ చేసే ధోరణులను ప్రజాస్వామిక వాదు లందరూ ఖండించాలన్నారు. ప్రజా వ్యతిరేక పాలనపై ప్రతిపక్షాలు, సమాచార మాధ్యమాలు గొంతుకను విని పించే హక్కు లేకుండా చూడటం నియంత పాలనేనని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాక్షి పత్రిక ఎడి టర్‌పై వరస కేసులు నమోదు చేయడం ఆక్షేపణియ మన్నారు. పత్రికా స్వేచ్ఛ రాజ్యాంగం కల్పించిన హక్కు అని, హక్కులను కాలరాసేలా చంద్రబాబు ప్రభుత్వం దిగజారుడు కుట్రలు చేస్తుందన్నారు. ప్రభుత్వ వైఫల్యా లను ప్రశ్నించే పత్రికలపై దాడులను ప్రజాస్వామికవాదులు, అన్ని వర్గాల ప్రజలు ముక్తకంఠంతో ఖండించాలన్నారు.

# బందపల్లిలో 350 మందికి వైద్య సేవలు



**మెళియాపుట్టి, అక్టోబరు 17(వార్త):** మాజీ మండల అధ్యక్షులు బైరిసింగి లక్ష్మీనారాయణ, కూటమి నాయకులు, గిరిజన సంఘ నాయకులు బైరిసింగి ధరణిల నేతృత్వంలో బందపల్లిలో జరిగిన ఉచిత వైద్య శిబిరంలో 350 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వారు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఆశీస్సులతో కూటమి నాయకులు లక్ష్మీనారాయణ, ధరణిల నేతృత్వంలో జేమ్స్ ఆస్పత్రి వారి సౌజన్యంతో మెళియాపుట్టి మండలం బందపల్లి గ్రామంలో శుక్రవారం నాడు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో బందపల్లి పరిసర ప్రాంతాల్లో ఉన్న వెంకటాపురం, కొత్తూరు, మర్రిపాడు, దీనబందపురం, రామచంద్రపురం, పెద్దకేదారి, హడివాడ, దబ్బగుడి, కేరసింగి, గుడా, నెరడిలోవ, ఎర్రమనుగుడా తదితర గ్రామాల నుండి వచ్చిన ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం జరిగిందన్నారు. జేమ్స్ ఆసుపత్రి నుండి వచ్చిన వైద్యులు కంటి, మోకాళ్ల సమస్య, గుండె, మహిళా సంబంధిత గైనకాలజీ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో గైనకాలజిస్ట్ డాక్టర్ బలగ శిరీష, ఆర్థోపెటిక్ డాక్టర్ రవితేజ, ఆఫ్తాల్ మిస్ట్ డాక్టర్ సురేష్, కార్డియాలజీ డాక్టర్ దేవికల తోపాటు వారి సిబ్బంది వచ్చి ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించారన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరం విజయవంతం అయ్యేందుకు సహకరించిన కూటమి సంఘ నాయకులకు, గ్రామస్తులకు, నాయకులకు, ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు, జేమ్స్ ఆసుపత్రి వారికి ప్రతి ఒక్కరికి పేరు పేరునా గిరిజన సంఘ నాయకులు బైరిసింగి లక్ష్మీనారాయణ, ధరణిలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# బహడపల్లిలో కోటి సంతకాల సేకరణ.. రచ్చబండ



**మందస, అక్టోబరు 17(వార్త):** కూటమి ప్రభుత్వం మెడికల్ కలేజీల ప్రవేటీకరకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణకై బహడపల్లిలో రచ్చబండ కార్యక్రమాన్ని వైకాపా నాయకులు నిర్వహించారు. అదేవిధంగా వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీల నియామకం కోసం మందస మండలంలోని ఉద్దాన ప్రాంతమైన బహడపల్లి గ్రామంలో వైకాపా మండల పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు దల్లి జానకిరెడ్డి, ఎమ్పీపీ డొక్కరి దానయ్య, సీనియర్ నాయకులు సార్ర ఢిల్లీరావు, రాపాక శేషగిరి, పార్టీ ఉపాధ్యక్షుడు పులారి పితాంబరం, ప్రధాన కార్యదర్శి బత్తిన వెంకట్, సర్పంచ్ ప్రతినిధి బొడ్డు ఉమాపతి, పార్టీ నాయకులు దున్న హరికృష్ణ, బెలమర జీవన్, బత్తిన లక్ష్మణ్, మడియా రామకృష్ణ, డాక్టర్ జయరాం, మామిడి తులసయ్య, మామిడి కృష్ణారావు, సార రవి, సాలిన లక్ష్మీనారాయణ, సాలిన కార్తీక్, మహిళలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం గ్రామ కమిటీ ఎంపిక జరిగింది. గ్రామ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా మామిడి తులసయ్య, యువజన విభాగం అధ్యక్షునిగా మద్దిల జగదీష్, మహిళా విభాగం అధ్యక్షరాలుగా పందిరి ఈశ్వరి, బీసీ విభాగం అధ్యక్షునిగా కొర్నాన లోకనాథం ఎంపికయ్యారు.

# సీజేఐపై దాడికి ఎమ్మార్పీఎస్ నిరసన



**వీరఘట్టం, అక్టోబరు 17(వార్త):** అత్యున్నత భారతీయ న్యాయస్థానం భారత్ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి దళితుడైన భూషణ రామకృష్ణ గవాయి పై జరిగిన దాడికి నిరసిస్తూ ఈ ఘటనపై సమగ్రమైన విచారణ జరిపించి దీని వెనుక ఉన్న సభ్యులను గుర్తించి శిక్షించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దారు సాయి కామేశ్వరరావు కు వీరఘట్టం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు సీజే మీద దాడి చేసిన వ్యక్తిపై న్యాయవాది రాకేష్ కిషోర్ పై కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని దాని వెనుక ఉన్న సభ్యులను గుర్తించి వారికి కూడా శిక్షలు పడేలా దర్యాప్తు చేయాలని వారు కోరారు ఇందుకోసం సుప్రీంకోర్టులో ప్రజాస్వామ్య వాదులుగా గుర్తించబడే సీనియర్ జడ్జిలతో విచారణ చేయించాలనీ ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలనీ , కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు చేపట్టాలన్నారు దళితులు ఆత్మగౌరవం రాజ్యాంగ రక్షణ కల్పించాలనీ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పైన దాడికి పాల్పడితే సామాన్య పౌరునికి రక్షణ ఎక్కడ ఉంటుందని వారు ప్రశ్నించారు ఈ సంఘటనను ప్రతి భారతీయ పౌరుడు కచ్చితంగా ఖండించాల నీ 2025 మే 15న షెడ్యూల్డ్ కులం నుండి భారతదేశం 52వ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించిన బి ఆర్ గవాయి అంబేద్కర్ సిద్ధాంతాల పైన సామాజిక సమానత్వం మానవ హక్కులపై న్యాయపరమైన విలువైన పూర్తి అవగాహన ఉన్న గొప్ప వ్యక్తిపై దాడికి ప్రయత్నం అమానుషమైన చర్య ఈ దాడికి పాల్పడి న్యాయవాది రాకేష్ కిషోర్ పై చట్టపరమైన చర్యలు తీసుకొని శిక్షించాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు జిల్లా ఇన్చార్జ్ ఎంఆర్పీఎస్ జిల్లా ఇన్చార్జ్ బోస్ మన్మధ మాదిగ తోపాటు కె ప్రేమభూషణ్ రావ్, నత్తల కళ్యాణ్ ప్రసాద్ మాదిగ , సైల రంజిత్ కుమార్ మాదిగ, నత్తల రాహుల్ కుమార్ , నవిరి కళ్యాణ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు..



## అగ్ని ప్రమాదాలపై అప్రమత్తం

**సోంపేట, అక్టోబరు 17(వార్త):** అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని అగ్నిమాపక అధికారి ఆర్.సూర్యారావు పేర్కొన్నారు. కంచిలి మండలం బొరగాం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం అగ్నిమాపక అధికారి వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు వివిధ కారణాల వలన సంభవిస్తాయని వివరించారు. అటువంటి పరిస్థితుల్లో బాలబాలికలు తీసుకోవలసిన జాగ్రత్తలను గూర్చి వివరించారు. అలాగే దీపావళి సందర్భంగా బాణాసంచా కాల్చేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, కాల్చడం వలన కలిగే దుష్ప్రభావాలను గూర్చి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయునితో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## ఏఎంసీ ఛైర్మన్‌ను కలిసిన మండల రైస్ మిల్లుల సంఘం



**కోటబొమ్మాళి, అక్టోబరు 17(వార్త):** కోటబొమ్మాళి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బగాది శేషగిరిని ఆయన కార్యాలయంలో శుక్రవారం మండల రైస్ మిల్లర్ల సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల శేషగిరి మార్కెట్‌కమిటీ చైర్మన్‌గా నియమించడడంతో ఆయనకు మిల్లర్లు సంఘం సభ్యులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులు ఎస్. లక్ష్మణరావు, కోరాడ గోవిందరావు, పెద్ద గోవింద, బోయిన శివ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ ఉపాధ్యాయుడు రమేష్‌కు సన్మానం



**మందస, అక్టోబరు 17(వార్త):** అంబుగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బయాలజీ ఉపాధ్యాయుడు ఎస్.రమేష్ బదిలీపై పలాస మండలంలోని బొడ్డపాడు ఉన్నత పాఠశాలకు వెళ్లిన సందర్భంగా పాఠశాలలో ఘనంగా సన్మానించారు. రమేష్ సేవలను వక్తలు కొనియాడారు. సన్మాన సభకు హెచ్ఎం ఎ.సీతమ్మ అధ్యక్షత వహించగా, గ్రామపెద్దలు, పాఠశాల సిబ్బంది ఎస్. కోదండరాం, మాలతీలత, ప్రమీల, భాస్కరరావు, జె.జె.రావు, కిరణ్ కుమార్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## హరిశ్చంద్రపురం మాజీ సర్పంచ్ మృతి



**కోటబొమ్మాళి, అక్టోబరు 17(వార్త):** హరిశ్చంద్రపురం పంచాయతీ మాజీ సర్పంచ్ హనుమంతు సింహాద్రినాయుడు (85) అనారోగ్యంతో శుక్రవారం ఉదయం మృతిచెందారు. ఆయన స్వగ్రామం విజాంపాడులో అంత్యక్రియలు నిర్వహించారు. ఆయనకు ముగ్గురు కుమారులు శేషగిరి, సుబ్రహ్మణ్యం, తేజేశ్వరరావు ఉన్నారు. ఆయన మృతిపై సర్పంచ్ గురువెల్లి కేశవరావు, మాజీ సర్పంచ్ పూజారి శైలజ సత్యనారాయణ, గ్రామ పెద్దలు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

## రామదాసు పేట పాఠశాలను సందర్శించిన ఎంఈఓ

**జలుమూరు, అక్టోబరు 17(వార్త):** రామదాసు పేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ -1 బమ్మిడి మాధవరావు శుక్రవారం సందర్శించారు. విద్యార్థులకు ప్రాథమిక స్థాయి నుంచే వర్క్ బుక్కులు, హోంవర్కుల రాసే అలవాటు చేయాలని సూచించారు. మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం విద్యార్థులకు అందజేయాలని వంట ఏజెన్సీ సభ్యులకు ఆదేశించారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## తహాశీల్దార్‌కు వినతిపత్రం



**సారవకోట, అక్టోబరు 17(వార్త):** సుప్రీంకోర్ట్ చీఫ్ జస్టిస్పై దాడి చేసిన వ్యక్తిపై వెంటనే కేసు నమోదు చేసి శిక్షించాలని సారవకోట మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు అంబలాపు సంతోష్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం సారవకోట తహాశీల్దార్ విజయలక్ష్మికి దీనిపై వినతి పత్రాన్ని అందజేశారు. దాడి వెనుక ఉన్న శక్తులను గుర్తించి వారికి శిక్ష పడేవిధంగా సీనియర్ జడ్జిలతో దర్యాప్తు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## ఉత్తమ ఉపాధ్యాయులకు మాజీ ఎమ్మెల్సీ సన్మానం

**మందస, అక్టోబరు 17(వార్త):** ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు పొందిన ఉపాధ్యాయులకు మాజీ ఎంఎల్సీ పి.రఘువర్మ సన్మానించారు. గున్న రాజూ, సుందరరావు విద్యాబోధన, పాఠశాలల అభివృద్ధిలలో చూపిన కృషి, పట్టుదలను ఆయన కొనియాడారు. ప్రభుత్వం వీరి సేవలను గుర్తించి, ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు ఇవ్వడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా దుశ్శాలువ, పుష్ప గుచ్ఛంతో సన్మానించారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ మందస నాయకులు కూడా పాల్గొన్నారు.

## మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యం



**పలాస, అక్టోబరు 17(వార్త):** మౌలిక వసతులు కల్పించడమే తన లక్ష్యమని పలాస మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు స్పష్టం చేశారు. పలాస కాశిబుగ్గ మున్సిపాలిటీ శ్రీనివాస్ నగర్ లో మూడు లక్షల రూపాయలతో సీసీ రోడ్డుకు శంకుస్థాపన శుక్రవారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వార్డులో పూర్తి స్థాయిలో మౌలిక వసతులు కల్పించడమే తన ధ్యేయమని, కౌన్సిలర్ల సహకారంతో అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ సహకారంతో ఇది సాధ్యమని, ఆదర్శమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు తన ప్రయత్నం కొనసాగిస్తున్నానని ఆయన చెప్పారు. రహదారుల అభివృద్దే ప్రధాన అభివృద్ధిని స్పష్టం చేశారు. ప్రజల సహకారంతోనే అభివృద్ధి సాధ్యమని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ అంబటి మాధురి ఆనంద్, టిడిపి నాయకులు గాలి కృష్ణారావు, జి సూర్యనారాయణ, లోడగల కామేశ్వరరావు, కృష్ణ నాయక్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పత్రికా స్వేచ్ఛపై దాడికి ఖండన



**ఇచ్ఛాపురం, అక్టోబరు 17(వార్త):** సాక్షి ఎడిటర్ ధనుంజయరెడ్డి పై పోలీసులు అక్రమ కేసులు పెట్టి పత్రికా స్వేచ్ఛను హరిస్తున్నారని ఇచ్ఛాపురం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ఖండించింది. దీనికి నిరసనగా తహాశీల్దార్ వెంకటరావు, సిఐ ఎం.చిన్నంనాయుడుకు ఇచ్ఛాపురం ప్రెస్ క్లబ్ తరుపున వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని నాలుగు మండలాల రిపోర్టర్లు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్లు పాల్గొన్నారు.

## వాసుదేవుని దర్శించుకున్న డీపీఓ భారతీసౌజన్య

**-మందస సచివాలయం ఆకస్మిక తనిఖీ**

**మందస, అక్టోబరు 17(వార్త):** జిల్లా పంచాయతీ అధికారిణి(డీపీఓ) కె. భారతిసౌజన్య మందస పట్టణంలోని శ్రీవాసుదేవ పెరుమాళ్ ని దర్శించుకున్నారు. అర్చకులు ఆలయ మర్యాదలతో ఆమెకు ఆహ్వానం పలికారు. అనంతరం భారతిసౌజన్య పేరిట ప్రత్యేక పూజలు చేసి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం పంచాయతీ పంచాయతీ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. స్వర్ణపంచాయతీ పోర్టల్, హౌస్టాక్స్, ఎస్ఓడబ్ల్యూపీసీ, ఐవీఆర్ఎస్, సీసీచార్జెస్, ఎస్ఈడీలైట్స్ పేమెంట్స్ రికార్డులను పరిశీలించారు. కార్యాలయం పనితీరుపై ఆరా తీశారు. ఆమెతో పాటు డీఎల్పీఓ ఇప్పిలి వెంకటరమణ, ఎంపీడీఓ వై.వెంకటరమణ, మందస పంచాయతీ ఈఓ బమ్మిడి నవీన్ కుమార్ ఉన్నారు.



# ప్రతిపక్ష నేతలపై రాజకీయ కక్ష సాధింపులు తగవు

**-వైసీపీ జిల్లా అధ్యక్షుడు కృష్ణదాస్**

**-మాజీ మంత్రి సీదిరి అప్పలరాజుకు పరామర్శ**

**-తప్పుడు కేసుల నమోదుపై విస్మయం**



**పలాస, అక్టోబరు17(వార్త):** ప్రతిపక్ష నాయకులపై రాజకీయ కక్ష సాధింపు చర్యలు తగవని వై.ఎస్.ఆర్. సి.పి, శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి ధర్మాన కృష్ణదాస్ మండిపడ్డారు. శుక్రవారం పలాసలో మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఇటీవల చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో ఆయన అప్పలరాజును కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ధర్మాన కృష్ణదాస్ మాట్లాడుతూ ప్రజా సేవలో చురుకుగా ఉన్న సీదిరి అప్పలరాజుపై పోలీసులు తప్పుడు కేసులు నమోదు చేయడం పట్ల తీవ్ర విస్మయం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నాయకులపై రాజకీయ కక్ష సాధింపు చర్యలలో భాగంగానే ఈ విధమైన అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పాల్పడటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని, వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ అప్పలరాజుకు అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. మాజీ మంత్రి సీదిరి అప్పలరాజును పరామర్శించిన వారిలో స్థానిక వై.ఎస్.ఆర్.సి.పి నాయకులు, కార్యకర్తలు కూడా ఉన్నారు. ప్రభుత్వ అణచివేత ధోరణిని ప్రజలు గమనిస్తున్నారని, త్వరలో దీనికి తగిన గుణపాఠం చెబుతారని ధర్మాన కృష్ణ దాస్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. మాజీ మంత్రి సీదిరిని కలిసిన వారిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పిరియా విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావు, మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్, ఇచ్ఛాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి తదితరులు ఉన్నారు.

# అర్జీల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలి : ఎస్పీ



**పలాస, అక్టోబరు 17(వార్త):** ప్రజా పిర్యాదులు స్వీకరణ కార్యక్రమంలో స్వీకరించే అర్జీలు పరిష్కారానికి పోలీసు అధికారులు సత్వర చర్యలు చేపట్టి సత్వరమే పిర్యాదు దారులకు న్యాయం చేయాలని ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి వెల్లడించారు. శుక్రవారం కాశీబుగ్గ పోలీసు స్టేషన్ ఆవరణంలో నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్ లో వివిధ సమస్యలపై ప్రజలు నుంచి ఎస్పీ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన అర్జీలను సత్వర పరిష్కారానికి పోలీసు అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని కాశీబుగ్గ,టెక్కలి సబ్ డివిజన్ పరిధిలో వివిధ ప్రాంతాల కోసం ప్రతి శుక్రవారం కాశీబుగ్గ పోలీసు స్టేషన్ లో ప్రత్యేకంగా నిర్వహిస్తున్న పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాడు నిర్వహించిన ప్రజా పిర్యాదులు కార్యక్రమంలో ఆయా పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన పలువురు పిర్యాదు దారులు తమ వినతి పత్రాలను అందజేశారు. అర్జీలు స్వీకరించిన వినతలను జిల్లా ఎస్పీ స్వయంగా ఎస్పీపరిశీలించి సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి త్వరితగతిన పరిష్కరించాలని అక్కడికక్కడే ఆదేశించారు. ఈ ప్రజా పిర్యాదులల్లో పౌర సంబంధాలు, కుటుంబ, ఆస్తి గొడవలు, మోసపూరితమైనవి ఇతరత్రా అంశాలపై పలు పిర్యాదులు ప్రజల వద్ద నుంచి ఎస్పీ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కాశిబుగ్గ ఇన్చార్జి డిఎస్పి డి లక్ష్మణరావు, సీఐలు పి సూర్యనారాయణ, తిరుమల్ రావు, ఏ ఎస్ ఐ లు సంజీవరావు, గణపతి పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టండి

**-చైర్మన్ బల్ల గిరిబాబుకు శివాజీనగర్ వాసుల వినతి**



**పలాస, అక్టోబరు 17(వార్త):** పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని శివాజీనగర్ రెండవ వీధిలో సి.సి.రోడ్డు నిర్మాణం పనులు చేపట్టాలని వీధివాసులు మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబుకు కోరుతూ వినతిపత్రం అందించారు. చైర్మన్ బల్ల గిరిబాబు శివాజీనగర్ లో శుక్రవారం పర్యటించగా తూర్పుకు ఉన్న రెండవ వీధికి చెందిన మహిళలు, వీధి పెద్దలు ఆయనను కలిసి తమ రోడ్డు దుస్థితిని వివరించారు. శివాజీనగర్లో ఎన్నో వీధులలో రహదారి సౌకర్యం ఉన్నప్పటికీ ప్రారంభంలో ఉన్న రెండవ వీధిలో సి.సి.రోడ్డు నిర్మాణం లేకపోవడం విచారకరమన్నారు. తమ వీధిలో రోడ్డుపై రాళ్లు తేలిపోయి ఉండడం వల్ల వాహనదారులు మరమ్మతులు గురై వాటితో పాటు, వద్దులు నడిచివెళ్లిన వారు రాళ్లు తగిలి పడిపోతున్నారని, అంతే కాకుండా చిన్న పాటి వర్షానికి కూడా చెరువులా తలపిస్తుందని, తమ వీధి దుస్థితిని చైర్మన్ కు వీధి ప్రజలు వివరించారు. దీనిపై తక్షణమే స్పందించిన చైర్మన్ బల్ల గిరిబాబు ఇంజనీరింగ్ అధికారులకు ఫోన్ చేసి ఈ వీధిలో ఎందుకు రోడ్డు వేయలేక పోయామని వివరాలు అడిగి తెలుసుకున్నారు. గతంలో రోడ్డు మంజూరు చేసి సి.ఆర్ జరిగిందని, టెండర్లు పిలవడంలో జాప్యం జరిగిందని ఎఇ కిరణ్ వివరించడంతో తక్షణమే ఈ రహదారి నిర్మాణానికి టెండర్లు పిలవాలని ఆదేశించారు. ఒక నెలరోజులలో రహదారి నిర్మాణం పనులు ప్రారంభించడం జరుగుతుందని వీధి ప్రజలకు చైర్మన్ హామీ ఇవ్వడంతో వీధి ప్రజలు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించండి



**పలాస, అక్టోబరు17(వార్త):** తక్షణమే ప్రభుత్వ ఉద్యోగ సమస్యలను పరిష్కరించాలంటూ పలాస ఏపీఎన్జీవో అధ్యక్షులు బోనెల గోపాల్ విజ్ఞప్తి చేశారు. రెంటికోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సచివాలయం ఉద్యోగులతో ఏపీఎన్జీవోస్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై, త్వరలో జరగబోవు ఏపీ ఎన్జీవోస్ ఎన్నికలకు ఉద్యోగస్తులందరూ పాల్గొని సంఘాన్ని బలోపేతం చేయాలని కోరారు.

సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పలాస ఏపీఎన్జీవో అధ్యక్షులు బోనెల గోపాల్ మాట్లాడుతూ ఉద్యోగస్తులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారిదిగా ఉంటూ ప్రజా సంక్షేమ పథకాలు, ప్రభుత్వ నిర్దేశించే పనులను చేస్తూ ఉన్నాము. మేము ప్రజల్లో భాగమని గుర్తించి ప్రభుత్వం ఉద్యోగస్తులకు రావలసిన ఆర్థిక ప్రయోజనాలు తక్షణమే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సిహెచ్ రఘురాం, పంచాయతీ సెక్రెటరీ సద్గుణ రావు సిహెచ్ఓ ఆదమ్మ సూపర్వైజర్లు ఈశ్వరమ్మ , పద్మావతి ఆరోగ్య సిబ్బంది మేరీ , విమల , త్రివేణి సచివాలయ సిబ్బంది సంతోష్ హర్ష, లోలాక్షి, సుమతి, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ రాక్కసి భూతానికి గిరిజన మహిళ మృతి



**పలాస, అక్టోబరు 17(వార్త):** లొద్దభద్ర పంచాయితీ, పొత్రియ గ్రామానికి చెందిన సవర జమున(38) గత కొన్ని నెలలుగా కిడ్నీ వ్యాధితో బాధపడుతూ పలాసలోగల సామజిక ఆసుపత్రిలోను,కిడ్నీ ఆసుపత్రి లోను చికిత్సపొందుతూ మృతి చెందింది. ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లి చికిత్సపొందడానికి స్తొమతలేక చివరికి ఆమె స్వగ్రామమైన పొత్రియలో గురువారం రాత్రి మృతి చెందింది.కి ఆమె భర్త అంగవైకల్యం, ఆ కుటుంబభారమంతా ఆమే మోసేది. ప్రస్తుతం ఆమె కుమార్తె పలాసలో గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతుంది. ప్రస్తుతం ఆ పాప చదువు అగమ్య గోచరంగా మారిపోయింది. అనాధగా మిగిలిపోయింది. ఆ కుటుంబం రోడ్డున పడింది. కిడ్నీ వ్యాధితో మరణించిన ఆ కుటుంబాన్ని ప్రభుత్వం, ఎమ్మెల్యే గౌతు శిరీష ఆదుకోవలసిందిగా ఆల్ ఇండియా ఆదివాసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సవర జగన్నాయకులు విజ్ఞప్తి చేశారు.

# భావ ప్రకటనా స్వేచ్ఛకు కూటమి ప్రభుత్వం తూట్లు



**పలాస, అక్టోబరు 17(వార్త):** భావ ప్రకటన స్వేచ్ఛకు ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంవాహిస్తున్న కూటమి ప్రభుత్వం తూట్లు పొడుస్తున్నారని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు నాయకులు మండిపడ్డారు. నకిలీ మద్యం పై వార్తలు రచించిన సాక్షి మీడియాపై చంద్రబాబు ప్రభుత్వం చేస్తున్న కుట్రలను నిరసిస్తూ ఏపీయూడబ్ల్యూజే, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పలాస ఆర్డీవో కార్యాలయం ఎదుట శుక్రవారం ఆందోళన చేపట్టారు. నకిలీ మద్యం పై వార్తలు రాస్తే కేసులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. కేసులు పెట్టడం ప్రజాస్వామ్యానికి తూట్లు పొడవడమేనని. భవిష్యత్తులో వార్తలు రాయాలంటేనే జర్నలిస్టులు భయపడే పరిస్థితి నెలకొందన్నారు. వార్తలు రాస్తే కేసులు పెట్టడం చాలా దారుణమని, కేసులుతో మీడియా వ్యవస్థలను భయపెట్టడం ప్రజాస్వామ్య వ్యవస్థలో సమంజసం కాదన్నారు. మీడియా సంస్థలను ప్రభుత్వాలు ఒకేలా చూడాలని కోరారు. వార్తలు రాస్తే రిపోర్టర్లు, ఎడిటర్లను కేసులతో వేధించడం సరికాదన్నారు . ఇప్పటికైనా ప్రభుత్వం సాక్షిపై కక్ష సాధింపు మానుకోవాలన్నారు. జర్నలిస్టులు, మీడియా సంస్థలను ప్రభుత్వం ఇబ్బంది పెట్టడం మానుకోవాలని, లేని పక్షంలో జర్నలిస్ట్ సంఘాలన్నీ ఏకమై పోరాడతాయి" అంటూ ఏపీయూడబ్ల్యు జిల్లా అధ్యక్షులు సి హెచ్ జగదీష్, ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యులు డి మహరణలు హెచ్చరించారు. అనంతరం పలాస ఆర్డీఓ ని అతని కార్యాలయంలో కలిసి జర్నలిస్టులు, ప్రజా సంఘాల నాయకులు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమం లో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సి హెచ్ నేతాజీ, సీనియర్ జర్నలిస్ట్ వంకల రాజారావు, జర్నలిస్ట్ లు కొంచాడ రవి శంకర్, దుబ్బ రాజగోపాల్, కె చలపతి, ప్రజా సంఘాల నాయకులు వంకల మాధవరావు, ఎన్ గణపతి, పుచ్చ దుర్యోధన రావు, మద్దిల ధర్మారావు, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ప్రభాకరుడు.. సమాజానికి దినకరుడు





**మందస, అక్టోబరు 17(వార్త):** విద్యార్థుల్లో విజ్ఞానం పెంచి ప్రభాకరునిగా.. సమాజసేవలో దినకరునిగా ఉపాధ్యాయుడు, సంఘసేవకుడు, ఆధ్యాత్మికవేత్త ప్రభాకర్ పట్నాయిక్ గుర్తింపు పొందారని మాజీ ఎంఎల్సీ పి.రఘువర్మ, మందస ఎంపీడీఓ వై.వెంకట రమణ, ఎంఈఓలు ఎం.లక్ష్మణరావు, ఎం.భాస్కర రావు, డాక్టర్ నల్ల తిరుపతిరావుతో పాటు పలువురు ఉపాధ్యాయులు, నాయకులు అన్నారు. భైరిసారంగపురం ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా పని చేసి, ఉద్యోగ విరమణ పొందిన ప్రభాకర్ పట్నాయిక్‌తో పాటు ఆయన సతీమణి శోభారాణి దంపతులకు ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యార్థులకు దిక్సూచిగా ప్రభాకర్ పని చేశారన్నారు. ఓ వైపు విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దుతునే పాఠశాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారన్నారు. మితభాషిగా గుర్తింపు పొందిన ఆయన ఉద్యోగంలో మాత్రం అన్నింటా ముందుండేవారన్నారు. ఆయన సమాజ సేవకు కూడా ఎంతో ప్రాధాన్యత ఇచ్చేవారన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని, విజయవంతం చేయడానికి ఎంతగానో కృషి చేశారన్నారు. ఉద్యోగ విరమణ పొందినప్పటికీ, పాఠశాలలో మిగిలిన కొన్ని సమస్యలు పరిష్కారానికి ఆయన చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ప్రస్తుత పరిస్థితులలో విద్యార్థులను సమాజాన్ని ఉన్నంతంగా తీర్చిదిద్దడం లో ఉపాధ్యాయులు పాత్ర కీలకమన్నారు. ఆయన జీవితం మరింత మందికి ఆదర్శం కావాలని కోరారు. ఏపీటీఎఫ్ మందస మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానిస్తూ, ఆయన విద్యార్థులు ఉన్నతికి చేసిన కృషిని కొనియాడారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు గవ్వ భీమారావు, మందస ప్రధాన కార్యదర్శి కె.సుందరరావు, కార్యవర్గ సభ్యులు వి.వి.వరప్రసాద్, ఎన్.కరుణాకర్, డి.వైకుంఠరావు, బి.మురళీ మోహన్, బి.తిరుపతి రావు, బి.బైరాగి, సుశాంత్ కుమార్ రౌలో, ఎన్.ఢిల్లేశ్వరరావు, డి.చంద్రశేఖర్, కె.చిరంజీవి, బి.రామారావు, డి.రామారావు, డి.మోహనరావు, సింహాచలపతి, పి.పూర్ణచంద్రరావు, ఎస్.సూర్యారావు, ఎస్.గణేశ్వరరావు, ఎస్.జగదీశ్వరరావు, ఎం.చిత్రసేను, ఉపాధ్యాయులు గున్న గంగాధర్, పి.కొండలరావు, శ్రీనివాస్ బెహరా, ప్రసాదరావు, ఎల్. జానకిరామ్, బి.రమేష్, యూటీఎఫ్ నాయకులు గున్న రమేష్, దాసరి ఈశ్వరరావు, రాజాన పరమేశ్వరరావు, పీఆర్టీయు ప్రతినిధులు కె.సాంబమూర్తి, మోహనరావు, శ్రీనివాసరావు, అపోటా ప్రతినిధులు అరుణ్ కుమార్ పాఢి, మహేంద్ర రైతు సంఘం అధ్యక్షుడు బెస్త కామేశ్వరరావు, సీనియర్ రాజకీయ నాయకుడు గౌడుకురా తదితరులు పాల్గొన్నారు.

# గంజాయిని అరికట్టండి



**ఇచ్ఛాపురం, అక్టోబరు 17(వార్త):** ఇచ్ఛాపురం నియోజకవర్గంలో గల నాలుగు మండలాలు లో, ఒడిస్సా, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రలు నుంచి వేల సంఖ్యలో అక్రమంగా రవాణా అవుతున్న గంజాయి ని అరికట్టాలని జనసేన నాయకులు సి ఐ ఎం చిన్నం నాయుడు కు వినతిపత్రం అందజేశారు. ఆకతాయిలు తరలివచ్చి ఫుడ్ సెంటర్లు, కిరాణా షాపులు,దాబాలు లో అనువు గా, చేసుకొని షాపుల్లో గంజాయి విక్రయాలు, జోరుగా షాప్ యజమానులు ద్వారా కొనసాగిస్తున్నారని, దీనివలన నియోజకవర్గం లో ఉన్న యువత చెడు వ్యసనాలకు బానిసై ప్రాణాలు కోల్పోవలసి వస్తుందని, పోలీస్ శాఖ నియోజకవర్గంలో ఉన్న ప్రతి షాపులోని తనికీలు నిర్వహించి గంజాయి ముఠాలను కఠినంగా శిక్షించాలని కోరారు.జనసేన పార్టీ నాయకులు, జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ లోల్ల రాజేష్ రాజేష్ , మున్సిపాలిటీ ఇన్‌చార్జ్ రోకల్ల భాస్కరరావు, మండల నాయకులు చీకటి కృష్ణయ్య, కర్రి నాని, కర్రి జగదీష్, నాగేష్, పందిరి బాలకృష్ణ, జనసేన నాయకులు ,వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సాయి శిరీష డిగ్రీ కళాశాల విద్యార్థులకు నేత్ర పరీక్షలు



**పలాస, అక్టోబరు 17(వార్త):** సర్వేంద్రియాల్లో నేత్ర ప్రధానమని పలాసలో డాక్టర్ షీలా కంటి ఆస్పత్రి డాక్టర్ షీలా తుంగరాజ్ అన్నారు. పలాస –కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో గల శ్రీ సాయి శిరీష డిగ్రీ కళాశాలలో ఆ ఆసుపత్రి సౌజన్యంతో 280మందికి విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించగా 85 మందికి లోపాలు ఉన్నట్లు గుర్తించారు. ఈ సందర్భంగా డాక్టర్ షీలా తంగరాజ్ మాట్లాడుతూ ఈ తరం పిల్లలకు కంటి లోపాలు సర్వసాధారణం అయిపోయాయి. సరైన పోషకాహారాలు సరిగ్గా తినకపోవడం, గంటలు గంటలు తరబడి సెల్ ఫోన్లు చూస్తూ ఉండడం, మరి ముఖ్యంగా గంటలు గంటలు తరబడి రాత్రిపూట ఈ సెల్ ఫోన్లు చూడడం వల్ల కూడా ఇలాంటి సమస్యలు వస్తున్నాయని ఆమె వెల్లడించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ బమ్మిడి చంద్రశేఖర్, డిగ్రీ ప్రిన్సిపాల్ మేఘరావు, వైస్ ప్రిన్సిపల్ శీను, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



## మధ్యాహ్న భోజనాన్ని సక్రమంగా విద్యార్థులకు అందించండి

**నరసన్నపేట, అక్టోబరు17(వార్త):** డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని సక్రమంగా అమలు చేయాలని ఎంఈఓ 1 ఉప్పాడ శాంతారావు తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం నరసన్నపేట మండలం చోడవరం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఆయన పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎటువంటి పరిస్థితులలో మధ్యాహ్న భోజనం పథకంలో రాజీ పడవద్దని, సరైన ఆహారాన్ని విద్యార్థులకు అందజేయాలని ఆయన ఆదేశించారు.

## ఆర్థిక సంఘ నిధులతో రహదారుల అభివృద్ధి



**నరసన్నపేట, అక్టోబరు 17(వార్త):** రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని ఉప సర్పంచ్ సాసుపల్లి కృష్ణబాబు తెలిపారు. శుక్రవారం నరసన్నపేటలోని ఇందిరా నగర్లో రూ. లక్షతో రహదారి నిర్మాణ పనులను ప్రారంభించామని ఆయన వివరించారు. ఇప్పటికే పంచాయతీలో పలు రహదారులు నిర్మాణాలు పూర్తి అయ్యాయన్నారు. మాజీ సర్పంచ్ గొద్దు చిట్టిబాబు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


## టెక్కలిపాడులో ఉచిత వైద్య శిబిరం



**జలుమూరు, అక్టోబరు 17(వార్త):** జలుమూరు మండలం టెక్కలిపాడు సచివాలయ పరిధిలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించామని వైద్య అధికారిని జి. సుజాత తెలిపారు. శుక్రవారం జరిగిన ఈ శిబిరంలో భాగంగా సుమారు 42 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశామన్నారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి పలు సూచనలు అందజేశామని, ప్రతినెలా జరిగే శిబిరంలో వైద్య సేవలు అందుకోవాలని సూచించామన్నారు.

## జలుమూరు కేజీబీవీని సందర్శించిన ఎంఈఓ

**జలుమూరు, అక్టోబరు 17(వార్త):** జలుమూరులోని కేజీబీవీ పాఠశాలను ఆకస్మికంగా ఎంఈఓ–2 వరప్రసాదరావు సందర్శించారు. శుక్రవారం ఉదయం పాఠశాలకు చేరుకున్న ఆయన విద్యార్థుల హాజరు గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. శతశాతం హాజరు ఉండే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. తప్పనిసరిగా యూనిఫామ్ ధరించే విధంగా చూడాలని సూచించారు. అనంతరం పాఠశాల పరిసరాలను పరిశీలించి పలు సూచనలు అందజేశారు.




Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546